www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 64 | శనివారం | 17 ఆగస్టు 2024

ప్రజానావ

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!

వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

: 99484 33277 / 7288825681

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండిరచినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్టంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడిరచారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు.



# త్వరలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

- కేసీఆర్ గవర్నర్.. కేటీఆర్ కు కేంద్ర మంత్రి పదవి
- తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష నేతగా హరీశ్ రావు
- త్వరలోనే కవితకు బెయిల్ వస్తుంది
- మీడియా చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్‌లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు.

మిగతా 2 లో

## ఫోర్త్ సిటీ అద్భుతం

- త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటిస్తా
- ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ
- ఢిల్లీలో యంగ్ లియూతో భేటీ అయిన
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

2 లో..

# రుణమాఫీ బోగస్

## అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు

## అన్నదాతలను సీఎం నిండాముంచారు

## రుణమాఫీ పేరిట సీఎం కొత్త మోసానికి తెరలేపారు

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం




**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డ్కైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిరదని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలిపారు.

మిగతా 2 లో




## జార్ఖండ్, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు

# మోగిన నగారా

- జమ్మూకశ్మీర్‌లో మూడు విడతల్లో పోలింగ్
- జార్ఖండ్‌లో అక్టోబర్ ఒకటిన ఎన్నికలు
- రెండు రాష్ట్రాల్లో అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు
- షెడ్యూల్ విడుదల చేసిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్

**న్యూ ఢిల్లీ :**

సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను శుక్రవారం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ విడుదల చేశారు. హర్యానాలోని 90 శాసన సభ నియోజకవర్గాలకు అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామన్నారు. సెప్టెంబర్ 5న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. అదే నెల 12వ తేదీతో నామినేషన్ల దాఖలు గడువు ముగుస్తుంది. 13న నామినేషన్ల పరిశీలిస్తారు. నామినేషన్ల ఉప సంహరణకు 16వ తేదీ వరకు గడువు ఇచ్చారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి.

మిగతా 2 లో

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమేర్ అలీఖాన్

## ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

ఎట్టకేలకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, ప్రముఖ పాత్రికేయుడు అమేర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణను నామినేట్ చేస్తే అప్పటి గవర్నర్ వారి నియామకాన్ని తిరస్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్, అమేర్ అలీఖాన్‌ను గవర్నర్ కోటాలో కేబినెట్ నామినేట్ చేసింది. వీరి నియామకానికి

మిగతా 3 లో



## జాతీయ ఉత్తమ నటుడిగా రిషబ్ శెట్టి

- ఉత్తమ హీరోయిన్ లుగా నిత్యమీనన్, మానసీ పరేఖ్
- జాతీయ ఉత్తమ చిత్రం మలయాల సినిమా ఆట్టం

5 లో..

WANTED

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్ / జిల్లా ఇంచార్జీలు కావలెను




కరీంనగర్, జగిత్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట, జోగులాంబ గద్వాల

అనతికాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచలన కథనాలు అందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన 'ప్రజానావ' తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు అన్ని జిల్లాల నుంచి స్టాఫ్ రిపోర్టర్/జిల్లా ఇన్‌చార్జీలను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:

8185093931, 96766 67020, 72888 25681

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

త్వరలో 'ప్రజానావ' సంస్థ ఆధ్వర్యంలో జర్నలిజం యందు శిక్షణ తరగతులు నిర్వహించబడును.

# ఫోర్త్ సిటీ అద్భుతం

**హైదరాబాద్ బ్యూరో,** ప్రజానావ: హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ లకు తోడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన ఫోర్త్ సిటీ అద్భుతమని ప్రపంచ పారిశ్రామిక దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు యంగ్ లియూతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అను కూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని యంగ్ లియూ చెప్పారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో రేవంత్ రెడ్డి విజన్ అద్భుతంగా ఉందని ఆయన ప్రశంసించారు. సాధ్యమైనంత తొంద ర్లోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు. తొలుత ఫాక్స్‌కాన్ క్యాంపస్ ఆపరేషన్స్ చీఫ్ క్యాథీ యాంగ్, ఫాక్స్‌కాన్ ఇండియా ప్రతినిధి వీ లీ బృందం హైదరాబాద్ ను సందర్శిస్తుం దని ఆయన వివరించారు. తెలంగాణలో పెట్టుబడుల కోసం తాము నిర్వహించిన అమెరికా, సౌత్ కొరియా పర్యటనల్లో చేసుకున్న ఒప్పందా ల వివరాలను ఫాక్స్ కాన్ చైర్మన్ కు వివరించారు. ఫాక్స్ కాన్ హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో తమ పెట్టుబడుల ను కొనసాగించాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

## త్వరలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

**న్యూఢిల్లీ :** త్వరలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో గల తన నివాసంలో జాతీయ మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయన్నారు. కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్ర మంత్రి పదవి ఆఫర్ చేశారన్నారు. హరీశ్ రావు అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నేత అవుతారని తెలిపారు. ఎమ్మెల్సీ కవితకు త్వరలోనే బెయిల్ వస్తుందన్నారు. బెయిల్ కోసమే బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తారని తెలిపారు. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు ఎంపీలు ఉన్నారని, వారంతా త్వరలోనే బీజేపీలో విలీనం అవుతారని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కవితను రాజ్యసభకు పంపుతారని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిధులన్నీ కాంట్రాక్టర్లకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పథకాన్ని ఆపలేదని, ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. తాను ప్రాధాన్యతగా పెట్టుకున్న రుణమాఫీ పూర్తి చేశానని తెలిపారు. అభిషేక్ సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపడాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ఢిల్లీవాళ్లకు రాజ్యసభ ఎలా ఇస్తారన్న బీఆర్ఎస్ ఆరోపణలను పట్టించుకోబోనన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు కంటినొప్పి, పంటినొప్పి అని ఢిల్లీకి వస్తారని, ఆమాత్రం వైద్యం చేసేటోళ్లు హైదరాబాద్ లో లేరా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, మీడియా అడ్వైజర్ పదవులు ఎవరికి ఇచ్చారో గుర్తు చేసుకోవాలన్నారు. పీసీసీ చీఫ్ పదవి ఎవరికిస్తారు అనేది తన చేతిలో లేదని, తన అభిప్రాయం ఇప్పటికే పార్టీ హైకమాండ్‌కు చెప్పానన్నారు. వీహెచ్ కాంగ్రెస్ లో చాలా సీనియర్ నాయకుడని, ఆయనను మించిన పార్టీ విధేయుడు ఇంకెవరూ లేరన్నా రు. తన సోదరులకు ప్రభుత్వంలో ఎలాంటి పదవులు లేవని, వాళ్లకు ఎవరూ ప్రొటోకాల్ కూడా ఇవ్వడం లేదన్నారు. వాళ్ల సొంత డబ్బులతో విదేశాలకు వెళ్తే మిగతా వాళ్లకు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అమె రికాలో తన కుటుంబ సభ్యులు ఎంతోకాలం గా ఉంటున్నారని తెలిపారు. తాను సీఎం అయ్యాను కాబట్టి తన ఏడుగురు సోదరులు ఏమి చేయకుండా ఇంట్లో కూర్చోవాలా అని ప్రశ్నించారు. వాళ్లు వ్యక్తిగతంగా విదేశీ పర్యటనలకు వెళ్లినా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.




# రుణమాఫీ బోగస్

(మొదటిపేజీ తరువాయి)

ఖర్చవుతాయని ఒక పత్రికలో వచ్చిందన్నారు. రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నట్టుగా కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ఎన్నికలకు ముందు రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరికే చేస్తామని ఆంక్షలు పెట్టారని తెలిపారు. కేవలం 40 శాతం మందికే రుణమాఫీ చేసి 60 శాతం మందికి ఎగ్గొట్టారని అన్నారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదని.. కట్టింగ్ మాస్టర్ అన్నట్టుగా రేవంత్ వ్యవహరిస్తుననారని మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను మోసం చేశారన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ. 2,500, జాబ్ క్యాలెండర్, ఆటో అన్నలకు సాయం మోసం, పింఛన్ రూ. 4 వేలకు పెంచుతామని చెప్పి మోసం చేశారన్నారు. రైతులు మిత్తీ కడితేనే మాఫీ చేస్తామని నోటీసులు ఇచ్చారని, ప్రభుత్వం చేసిన తప్పులను అడిగితే వాటికి సమాధానం లేదన్నారు. కేబినెట్ లో రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామని తీర్మానం చేశారని, బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు రుణమాఫీ కోసం కేటాయించారని, తీరా వాళ్లు చేసిన మాఫీ రూ.17,934 కోట్లు మాత్రమేనని చెప్పారు. కేవలం 22 లక్షల మంది రైతుల రుణాలే మాఫీ చేశారని.. అయినా సీఎం చిల్లర మాటలు, చిల్లర ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి దఫాలో రూ.లక్ష వరకు రుణాలు మాఫీ చేస్తేనే ఆ మొత్తం రూ.17 వేల కోట్లు అయ్యిందని, కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసినా రూ.17 వేల కోట్లే ఎలా అవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ రైతులను ఎంతగా మోసం చేసిందో ఈ ఒక్క లెక్కతోనే తేలిపోతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ కలిపి రైతుల ఖాతాల్లో రూ.లక్ష కోట్లు జమ చేసిందన్నారు. వానాకాలం రైతుభరోసాను ఎగ్గొట్టారని.. యాసంగి సీజన్‌లోనూ అందరికీ ఇవ్వలేదన్నారు. రేవంత్ రైతుల గొంతును తడిగుడ్డతో కోశారని మండిపడ్డారు. చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్టు చేసిన కొద్దిపాటి మాఫీకి భారీ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. రేవంత్ ప్రచార మోసాలకు గిన్నిస్ బుక్ వాళ్లు కూడా ఆశ్చర్య పోతున్నారని అన్నారు. వైరా సభలో సీఎం రేవంత్ ఫ్రస్ట్రేషన్ తో రంకెలేశాడన్నారు. తన కుటుంబ సభ్యులు దూసుకుపోతున్నారని ఆయన బాధ పడుతున్నారా.. భట్టి విక్రమార్క ఎక్కువ తిరుగుతున్నారని బాధ పడుతున్నారా.. అధిష్టానం పట్టించుకోవడం లేదనేది ఆయన ఫ్రస్ట్రేషనా తెలియడం లేదన్నారు. లంకె బిందెలు, న్యూక్లియర్ చైన్, దిల్‌సుఖ్ నగర్‌లో విమానం అంటూ రేవంత్ ఏదేదో మాట్లాడుతున్నారని, ఇవన్నీ చూస్తుంటే ఆయనకు మానసికంగా ఏదో జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. గౌడన్నలను కల్లులో నీళ్లు ఎంత కలుపుతారు అని అడిగాడని.. ప్రైవేట్ టీచర్లు ఇంటర్, డిగ్రీ ఫెయిలైన వాళ్లు అని అంటాడని.. మహిళలను కించపరుస్తాడు. గురుకులాల భోజనం సరిగా ఉండదు.. భాక్రా నంగల్, విప్రో, ఇన్ఫోసిస్ సీఈవో అని ఏదేదో మాట్లాడుతున్నాడని అన్నారు. రుణమాఫీ అయ్యిందంటూ కొంతమంది చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని, హరీశ్ రావు అడిగనట్లు రుణమాఫీ అయ్యిందా చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు అమర్‌రాజా సహా చాలా సంస్థలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాళా తీసిందని మాట్లాడటం మంచిది కాదని తాను అసెంబ్లీలోనే చెప్పాను. డిప్యూటీ సీఎం, సీఎం ఇలా మాట్లాడితే రాష్ట్రానికే నష్టం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మీలో భాగంగా మహిళలకు తులం బంగారం ఇస్తామని ఇప్పటికీ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. ఎనిమిది నెలల్లోనే సీఎం రేవంత్ 19 సార్లు ఢిల్లీకి పోయాడని, ఇంకా ఎన్నిసార్లు పోతాడో అన్నారు. కేవలం 46 శాతమే రుణమాఫీ చేసినట్టు ప్రభుత్వం ఇచ్చిన వివరాలే చెప్తున్నాయని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా 1.72 లక్షల మంది క్రాప్ లోన్లు తీసుకుంటే 71 వేల మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 3, 73, 157 రైతులు రుణాలు తీసుకుంటే తీసుకుంటే మూడు విడతల్లో 1.16 లక్షల మంది రైతులకు మాఫీ చేశారని తెలిపారు. ఈ రుణమాఫీ మోసమని భావించే రాహుల్ గాంధీ రుణమాఫీ సభకు రాలేదు. ఆయన కు డౌట్ ఉంది కాబట్టే తప్పించుకున్నారని అన్నారు. రుణమాఫీ చేయలేదు కానీ హరీశ్‌రావు రాజీనామా చేయాలంటూ రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎక్కడికీ పోదని.. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు ఎండగడుతుందన్నారు. బీఆర్ఎస్ ఎటో పోతదని ఆశలు పెట్టుకోవద్దని.. మోసకారి కాంగ్రెస్ ను గద్దె దించేది తామేనన్నారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ స్థాయిలో రుణమాఫీ గురించి రైతుల వద్దకు వెళ్లి తెలుసుకుంటారని, తాము సేకరించిన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అప్పటికీ వారి రుణాలు మాఫీ చేయకుంటే కోర్టుకు పోతామన్నారు. తాను మహిళలపై యథాలాపంగా అన్న మాటలకు క్షమాపణ చెప్పానన్నారు. రేవంత్ రెడ్డికి సంస్కారం ఉంటే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే నెలలో బీఆర్ఎస్ పార్టీ డెలిగేషన్ వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ప్రాంతీయ పార్టీల నిర్మాణం.. నిర్వహణను అధ్యయనం చేస్తుందన్నారు. ఆ తర్వాత అన్ని స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా ఉండేదని.. మొదటిసారిగా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తు న్నామని చెప్పారు.

### నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ

# వైద్య సేవలు బంద్

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటన

**న్యూఢిల్లీ:** కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యా చారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకే సులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆది వారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది.

ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యపై పశ్చిమ బెంగాల్ అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళా స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల అర్ధరాత్రి మహిళలు నిరసన తెలిపారు. ఆందోళనకారులుగా చెప్పుకుంటున్న దాదాపు 40మంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. అత్యవసర విభాగం, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు.

# మూడు కీలక రైలు ప్రాజెక్టులు

### • రెండు కొత్త ఎయిర్ పోర్ట్ ఫెసిలిటీలు • కేంద్ర కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారంనాడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కీలక రైలు ప్రాజెక్టులు, రెండు కొత్త ఎయిర్ పోర్ట్ ఫెసిలి టీలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. క్యాబినె ట్ కీలక నిర్ణయాలను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరించారు. థానే సమగ్ర రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్టు, పుణెలి మెట్రో ఫేజ్-1, బెంగళూరు మెట్రో ఫేజ్-3 రైల్వే ప్రా జెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన ట్టు మంత్రి తెలిపారు. బెంగళూరు మెట్రో ఫేజ్-3 నిర్మాణంలో భాగంగా 44.65 కిలో మీటర్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2020 నాటికి ఫేజ్-3 మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నా రు. బెంగళూరు మెట్రో రైలు ప్రాజక్టుకు రూ.15,611 కోట్లను కేంద్రం కేటాయించింది. థానే ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.12,200.10 కోట్లు కేటాయించారు. 22 స్టేషన్లను కలుపుతూ 29 కిలోమీటర్ల కారిడార్ గా దీనిని రూపొందిస్తు?న్నారు. పుణె మెట్రో ఫేజ్-1ను 5.46 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. మూడు అండర్‌గ్రౌండ్ స్టేషన్లు కూడా ఇందులో ఉంటాయి. రూ.2,945.53 కోట్లు ఇందుకు కేటాయిస్తున్నారు. 2029 ఫిబ్రవరి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. కాగా, పాట్నాలోని బిహాతా, పశ్చిమబెంగాల్‌లోని బాగ్‌డోగరాలో రూ.2,962 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్‌పోర్ట్ కూడా ఆమోదం తెలిపింది.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

### పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగడతో జలమయం

### బయటకు రావద్దని నగర ప్రజలకు హెచ్చరిక

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బేగంపేట్, మారేడుపల్లి, కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ కాలనీ, బాచుపల్లి, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, కోఠి, లక్డీకాపూల్, ఎల్బీనగర్, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. డ్రైనేజీలు పొంగడంతో రహదారులపైకి నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. సాయం కోసం 040 21111111కు ఫోన్ చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. వర్షం కారణంగా నగరవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య నెలకొంది. లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్‌పేట, ఖాజాగూడ కూడలి, మల్కంచెరువు, బయోడైవర్సిటీ కూడలి, ఐకియా కూడలి, గచ్చిబౌలిలోని ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతేతప్పా బయటకి రావద్దని.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లోభారీ వర్షం కురుస్తోందని, పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచిస్తున్నారు. నగరం పశ్చిమం వైపున ఉన్న గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం కూడా వర్షాలు దంచికొట్టాయి.వానలతో చాదర్ ఘాట్, మలక్ పేటలలో వరద నీరు నిలిచింది. చాదర్ ఘాట్ నుంచి మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐటీ కారిడర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ స్తంభించిందని పోలీసులు తెలిపారు. రాత్రి వరకు నిరంతరాయంగా వర్షం కురుస్తుందని.. నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.భాగ్యనగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయడంతో పరిస్థితులను నిరంతరం మానిటర్ చేసేందుకు జీహెచ్ఎంసీ విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ అధికారులు హెచ్చరించారు.

# ఎల్ఆర్ఎస్‌కు గైడ్ లైన్ రిలీజ్

### 2020 అక్టోబర్ 15వ తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోనున్న సర్కారు

**హైదరాబాద్, ప్రజానావ:** అనుమతి లేని లే ఔట్లలో ప్లాట్లు కొని వాటి రెగ్యులరైజేషన్ కోసం ప్రయత్నిస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అనుమతి లేని చట్ట విరుద్ధమైన లేఔట్లకే క్రమబద్ధీకరణకు తెలంగాణ సర్కార్ విధివిధానలు జారీచేసింది. 2020 ఆగస్ట్ 26 కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. 2020 అక్టోబర్ 15వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణలోకి తీసుకుంటామని మున్సిపల్ పట్టణభివృద్ధి శాఖ వెల్లడిం చింది. జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు సందేహాలుంటే హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించా లని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు 4.28 లక్షలకు పైగా దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు 60,213 దరఖాస్తులు ఆమోదం పొందగా, 96.60 లక్షలు వసూలైనట్లు చెప్పారు. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వలేదన్నారు. అన్ని డాక్యుమెంట్లు ఇవ్వని దరఖాస్తుదారులకు ఇప్పటికే ఈ విషయం తెలియజేశామన్నారు. వాటిని అప్ లోడ్ చేయలేకపోయామని, అందుకే సకాలంలో ప్రాసెస్ కాలేదన్నారు. పూర్తి డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారికి గడువు ఇచ్చినట్లు చెప్పారు. సేల్ డీడ్, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, లేఔట్ కాపీలను అప్ లోడ్ చేయవచ్చునన్నారు. మొబైల్ నెంబర్, చిరునామా, ఇతర వివరాలతో పాటు ఓటీపీని ఉపయోగించి సవరించుకోవాలని సూచించారు.

### జార్ఖండ్, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు

# మోగిన నగారా

(మొదటిపేజీ తరువాయి)

సెప్టెంబర్ 19న మొదటి దశ, సెప్టెంబర్ 25న రెండో దశ, అక్టోబర్ 1న మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. అక్టోబర్ నాలుగో తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. జమ్మూ కశ్మీర్ లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. జమ్మూకశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి ప్రసాదించే ఆర్టికల్ 370ని 2019లో రద్దు చేశారు. దీంతో పీడీపీ అప్పటి బీజేపీ సంకీర్ణం నుంచి వైదొలిగింది. అప్పటి నంచి జమ్మూకశ్మీర్ లో రాష్ట్రపతి పాలన అమల్లో ఉంది. సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం జమ్మూకశ్మీర్ లో ఇటీవల పర్యటించి ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలో చర్చలు జరిపింది. జమ్మూ కశ్మీర్‌లో ఈ ఏడాది జూలై 25వ తేదీ నాటికి 87.09 లక్షల మంది ఓటర్లు ఉంటారు. వారిలో 44.46 లక్షల మంది పురుషులు కాగా, 42.62 లక్షల మంది మహిళా ఓటర్లు. 3.71 లక్షల మంది మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## జార్ఖండ్, జమ్మూకశ్మీర్ లకు కొత్త పీసీసీ చీఫ్ ల నియామకం

**న్యూఢిల్లీ :** జార్ఖండ్, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతోంది. కేం ద్ర ఎన్నికల సంఘం శుక్రవారం రెండు రాష్ట్రాల అసెం బ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆ రెండు రాష్ట్రాలకు కొత్త పీసీసీ చీఫ్ లను నియమించింది. ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే మహారాష్ట్రలోనూ పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ పార్టీ నజర్ వేసింది. జమ్మూకశ్మీర్ పీసీసీ అధ్యక్షుడిగా తారిఖ్ హమీద్ కర్రా, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా తారా చంద్, రామన్ భల్లాను నియమిస్తూ ఏఐసీసీ చీఫ్ నిర్ణయం తీసుకున్నారని పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. జమ్మూకశ్మీర్ ప్రస్తుత పీసీసీ చీఫ్ విక్రమ్ రసూల్ వాణిని సీడబ్ల్యూసీ స్పెషల్ ఇన్వైటీ గా నియమించారు. ఇప్పుడు ఆ స్థానంలో ఉన్న తారీఖ్ హమీద్ కర్రాను రిలీవ్ చేస్తున్నట్టుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జార్ఖండ్ పీసీసీ చీఫ్ గా కేశవ్ మహతో కమలేశ్ ను నియమించారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ రాజేశ్ ఠాకూర్ ను తప్పించారు. రామేశ్వర్ ఓరాన్ ను జార్ఖండ్ సీఎల్పీ నేతగా నియమించారు. ఈ నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని తేల్చిచెప్పారు. ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే మహారాష్ట్రలోనూ పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ ఫోకస్ చేసింది. ఆ రాష్ట్రం నుంచి బాలాసాహెబ్ తోరట్ ను వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించింది. మహ్మద్ ఆరిఫ్ నసీమ్ ఖాన్ ను సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమేర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో వీరి నియామకానికి బ్రేక్ పడింది. ఇటీవల కేబినెట్ మరోసారి కోదండరామ్, అమేర్ అలీఖాన్ పేర్లను గవర్నర్ కోటాలో సిఫార్సు చేసింది. దీనిపై బీఆర్ఎస్ నాయకులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఎలాంటి ఊరట దక్కలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం కోదండరామ్, అమేర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్‌లకు మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు. కోదండరాం తెలంగాణ ఉద్యమంలో జేఏసీ అధ్యక్షుడిగా కీలక పాత్ర పోషించగా.. అమీర్ అలీఖాన్ సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు.

**అమరవీరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తా : కోదండరామ్**

ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కావడం అదనపు బాధ్యత మాత్రమే అని భావిస్తున్నాను. ఉద్యమకారులు, అమరవీరుల మేరకు పనిచేస్తాను అన్నారు.




# జాతీయ ఉత్తమ నటుడిగా రిషబ్ షెట్టి

**ఉత్తమ హీరోయిన్ లుగా నిత్యమీనన్, మానసీ పరేఖ్**

**జాతీయ ఉత్తమ చిత్రం మళయాల సినిమా ఆట్టం**



**న్యూఢిల్లీ :** కాంతారాతో ప్రేక్షకుల మనన్ననలు చూరగొన్న రిషబ్ షెట్టికి జాతీయ ఉత్తమ నటుడి అవార్డు దక్కింది. నిత్య మీనన్, మానసీ పరేఖ్ సంయుక్తంగా ఉత్తమ నటీమణులుగా నిలిచారు. మళయాల సినిమా ఆట్టం జాతీయ బెస్ట్ ఫిలిమ్ అవార్డు సొంతం చేసుకుంది. 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను శుక్రవాం జ్యూరీ ప్రకటించింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన సినిమాలకు పురస్కారాలు అందించనున్నారు.

అవార్డుల వివరాలు ఇలా ఉన్నాయి..

- ఉత్తమ నటుడు – రిషభ్ శెట్టి (కాంతార)
- ఉత్తమ నటి నిత్య మీనన్ ( తిర చిత్రాం బలం), మానసి పరేఖ్ (కఛ్ ఎక్స్ ప్రెస్ )
- ఉత్తమ సహాయ నటుడు – పవన్ రాజ్ మల్హోత్రా (ఒరియా )
- ఉత్తమ నటి సహాయ నటి – నీనా గుప్తా (ఉంచాయి)
- ఉత్తమ దర్శకుడు – సూరజ్ బర్జాత్య (ఉంచాయి)
- బెస్ట్ పాపులర్ ఫిల్మ్ కాంతార (కన్నడ )
- బెస్ట్ సినిమాటోగ్రఫీ రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్ –1)
- బెస్ట్ మ్యూజీషియన్ శివ, ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర)
- బెస్ట్ రీ రికార్డింగ్ – ఏఆర్ రెహమాన్ (పొన్నియన్ సెల్వన్ 1)
- బెస్ట్ కొరియోగ్రాఫర్స్ జానీ మాస్టర్, సతీష్ కృష్ణన్ ( తిరుచిత్రాంబలం)
- బెస్ట్ యాక్షన్ డైరెక్టర్ అన్బరివు (కేజీఎఫ్ )

**ఉత్తమ ప్రాంతీయ చిత్రం**

- తెలుగు కార్తికేయ 2
- తమిళ్ – పొన్నియన్ సెల్వన్ –1
- కన్నడ – కేజీఎఫ్ 2
- మళయాలం – సౌదీ వెల్లక్క
- ఒరియా – ధమన్
- హిందీ – గుల్ మొహర్
- బెంగాలీ – కబేరీ అంతర్ధాన్
- పంజాబీ – బాగీ డీ దీ

# కొండెక్కిన పూల ధరలు



**హైదరాబాద్, ఆగస్ట్16 :** శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ప్రతి ఇంట్లో పూజలు, నోములు, వ్రతాలు శుభకార్యాలతో మార్మోగుతాయి. ఈ శ్రావణంలో ప్రతిరోజూ పూజా కార్యక్రమాలతో పాటు పలు శుభకార్యాలు.. వివాహ ముహూర్తాలు, గృహప్రవేశాలు, నిశ్చితార్థాలు, నూతన వ్యాపార ప్రారంభోత్సవం.. శ్రావణమాసంలో లేదా కార్తీక మాసంలో ఎన్నో శుభకార్యాలు జరుగుతాయి. పువ్వుల ధరలు ఆ స్థాయిలో పెరిగాయి కాబట్టి ఎక్కువ పూల పరిమళాలు వెదజల్లే ఇల్లు ధనవంతుడిలా ఉంటుంది. శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని నగరంలోని పూల మార్కెట్లు కిటకిటలాడాయి. నగరవాసులు తెల్లవారుజా ము నుంచే పూల కోసం మార్కెట్లకు పోటెత్తారు. బంతి, చామంతి, కనకాంబర, తామ రపూలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఒక జత రూ. 30కి లభించే కమలాలు నేడు దాదాపు రూ. 100కి చేరాయి. గత నెల మల్లెలు కిలో రూ. 550 ఉండగా ప్రస్తుతం రూ. 1500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ. 200 నుంచి రూ. 350, కనకాంబరం రూ. 100 నుంచి రూ. 300, పసుపు చామంతి రూ. 150 నుంచి రూ. 400, కలువ రూ. 150 నుంచి రూ. 500, జాజులు రూ. 300 నుంచి రూ. .1,200 పలుకుతుండటంతో శ్రావణ మాసం కావడంతో ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. మరోవైపు అమ్మవారికి పూల మాలలకు గిరాకీ ఎక్కువైంది. పూజలో ఉపయోగించే దండలను మరింత అందంగా తీర్చిదిద్ది మార్కెట్ లో అందుబాటులో ఉంచారు. అరటి కొమ్మలు, తమలపాకులు, అలంకరణకు ఉపయోగించే అన్ని రకాల పూలను కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే సామాన్య ప్రజలు ఏ పువ్వుల ధరలు చూసిన అమ్మో.. అనే పరిస్థితి ఏర్పడింది.

# 'జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే ఉద్యోగాలు భర్తీ


**టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి వెల్లడి**



**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు షెడ్యూల్ ప్రకారంగానే భర్తీ చేస్తామని, ఇందులో ఎలాంటి మార్పు లేదనీ టీజీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం (ఆగస్టు 15) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమిషన్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమిషన్‌లో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ ప్రకారం గానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. అందులో పేర్కొన్న విధంగా గడువులోగా పనులు పూర్తిచేయాలని, ఈ మేరకు అవసరమైన నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఉద్యోగాల భర్తీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2024–25 విద్యా సంవత్సరానికి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ వివరాలను ఇందులో పొందుపరిచింది. జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు, పరీక్ష నిర్వహించే బోర్డు, తేదీలు, ఉద్యోగ అర్హతలు.. వంటి తదితర వివరాలను పొందుపరిచారు. తాజా జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరగనున్నాయి. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు నవంబర్ 17 నుంచి 18 వరకు జరుగుతాయి. ఏడాదికి రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని ఇప్పటికే రాష్ట్ర సర్కార్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అ ప్రకారంగా జాబ్ క్యాలెండర్‌లో కూడా వివరాలను పొందుపరిచారు. 2025 సంవత్సారానికి తొలి విడత టెట్ పరీక్ష జనవరిలో ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ అక్టోబర్ 2024లో విడుదల చేస్తారు. ఇక రెండో విడత టెట్ పరీక్ష జూన్ 2025లో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 2024 నెలలో విడుదల చేస్తారు. ఇక టీజీపీఎస్సీ గ్రూప్ కు కూడా అక్టోబర్ 2024 మరో కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్ నిర్ణయించింది. ప్రిలిమ్స్ పరీక్ష ఫిబ్రవరి 2025లో ఉంటుంది. టీజీపీఎస్సీ గ్రూప్ –మెయిన్స్ అక్టోబర్ 2025లో నిర్వహిస్తారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# తుంగభద్ర డ్యామ్ గేటు మరమతులు ప్రారంభం

**తాత్కాలిక గేటు అమర్చేందుకు తీవ్ర ప్రయత్నాలు**



**అమరావతి, ప్రజానావ:** కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కాబోతోందని అంటున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు. జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజినీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది. తుంగభద్ర డ్యామ్ దిగువన ఉన్న సుంకేసుల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులన్నీ ఇప్పటికే నిండిపోవడంతో వందల టీఎంసీల వరద నీరు సముద్రం పాలవుతోంది. దానికి అడ్డుకట్ట వేసే క్రమంలో ఇంజినీరింగ్ నిపుణులు పెద్ద సాహసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి.. తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటును అమర్చడం చాలెంజింగ్ విషయం. ఎందుకంటే.. భారీ ప్రవాహంలో గేటును అమర్చడం అంత ఈజీ పని కాదు. ఎంతో బరువు ఉన్న ఇనుప గేటును ఫోర్సుగా వెళుతున్న నీటిలో దింపి.. వాటర్ కెమెరాలు.. ఆక్సిజన్ మాస్కులతో కొంతమంది నిపుణులు నీళ్లలోకి దిగి ఆ గేటును దిమ్మమీద అమర్చాల్సి ఉంటుంది. అందుకే.. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేటు అమర్చే పనులపై దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేట్లు అమర్చే ప్రక్రియ సక్సెస్ అయితే.. రాబోయే రోజుల్లో భారీ ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఎలా ముందుకెళ్లవచ్చు అనేది క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే.. తుంగభద్ర డ్యామ్ గేట్ తాత్కాలిక గేటు అమర్చే పనులు సక్సెస్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.

# వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**నివాళులర్పించిన ప్రముఖులు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజ నాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయవేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు.

# రష్యాలోని సుడ్జా నగరం ఉక్రెయిన్ సైన్యం స్వాధీనం

**ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వెల్లడి**

**సుడ్జా, :** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధంలో ఉక్రెయిన్ వైపు నుండి ఓ నిర్ణయాత్మక చర్య కనిపిస్తుంది. ఇప్పుడు రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోని సుడ్జా నగరాన్ని ఉక్రెయిన్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ స్వయంగా ప్రకటించారు. ఉక్రెయిన్ సైన్యం రష్యాలోకి 35 కిలోమీటర్లు చొచ్చుకు పోయిందని, గత 10 రోజుల్లో 82 రష్యన్ గ్రామాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. రష్యాలోని పశ్చిమ కుర్స్క్‌లో ఉక్రెయిన్ తన స్వంత సైనిక కార్యాలయా న్ని కూడా ఏర్పాటు చేసుకుంది. ఇక్కడి నుంచి రష్యాపై దాడులు కొనసాగిస్తున్నాయని ఉక్రెయిన్ టాప్ కమాండర్ ఒలెక్సాండర్ సిర్స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న ప్రాంతంలో ఈ కార్యాలయాన్ని నిర్మించినట్లు జనరల్ సిర్స్కీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సిర్స్కీ ప్రకారం, ఈ కార్యాలయం శాంతిభద్రతలను నిర్వహిస్తుంది. అలాగే ప్రజల తక్షణ అవసరాలను తీరుస్తుంది. సుడ్జా పట్టణం ఉక్రెయిన్ సరిహద్దు నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. రష్యాకు ఇక్కడ గ్యాస్ పైప్‌లైన్ స్టేషన్ ఉంది,. దాని నుండి యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరా చేస్తుంది. 2023లో ఐరోపాకు పంపిన రష్యా సహజవాయువులో సగం ఇక్కడి గుండా వెళ్లాల్సి ఉంది. యూరోపియన్ యూనియన్ యొక్క మొత్తం గ్యాస్ వినియోగంలో 5 శాతం కూడా ఇక్కడ నుండి వెళుతుంది. అటువంటి పరిస్థితిలో ఉక్రేనియన్ ఆక్రమణ కారణంగా గ్యాస్ సరఫరా ప్రభావితం కావడం ఖాయం. జనరల్ సిర్స్కీ ప్రకారం, ఉక్రేనియన్ దళాలు 82 స్థావరాలతో సహా 1,150 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాయి. ఆగస్ట్ 14 న ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద దాడిలో ఉక్రేనియన్ డ్రోన్లు 4 రష్యన్ ఎయిర్‌ఫీల్డ్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. దాడి నైరుతి ప్రాంతాలైన కుర్స్క్, వొరోనెజ్, నిజ్నీ నొవ్‌గోరోడ్ లోని నాలుగు లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రష్యాలో ఇంత పెద్ద ప్రాంతం విదేశీ ఆక్రమణలో ఉండటం ఇదే మొదటిసారి. రష్యా ఆగస్టు 8న కుర్స్క్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. దీని తరువాత, బెల్గోరోడ్ లో ఎమర్జెన్సీ విధించబడింది. రష్యన్ వార్తా సంస్థ ప్రకారం, బెల్గోరోడ్ లోని కొన్ని ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. యరుగ జిల్లా నుంచి 11,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గుల్షకోవో జిల్లాను కూడా ఖాళీ చేయించారు. ఉక్రెయిన్ ఊహించని దాడి తర్వాత 2 లక్షల మందికి పైగా రష్యన్ పౌరులు తమ ఇళ్లను విడిచిపెట్టారు. ఉక్రెయిన్ దాడిపై రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ మాట్లాడుతూ.. కుర్స్క్ ప్రాంత ప్రజలను రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు, ఐక్యరాజ్యసమితి (%ఖచీ%)లో కుర్స్క్ పై ఉక్రెయిన్ దాడిని 'పిచ్చి' అని రష్యా వైస్–ఛాన్సలర్ డిమిత్రి పోలియన్స్కీ అభివర్ణించారు.

# సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసు నిందితుడి విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 :** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కన్నుమూసి కొన్ని సంవత్సరాలు గడిచాయి. అయితే ఇప్పటికీ అతని మరణాన్ని చాలా మంది జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి తోడు సుశాంత్ ది హత్యా? ఆత్మహత్యా? అన్నది ఇప్పటివరకు సస్పెన్స్ గానే ఉంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఈ నటుడి మరణంపై ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హీరో మరణానికి కారణమైన డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఉన్న ఆస్ట్రేలియా వ్యక్తిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అతను తప్పు చేశాడని చెప్పడానికి సరైన పత్రాలు లేనందున కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించారు. ముంబైలోని తన ఫ్లాట్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఇది హత్య అని పలువురు ఆరోపించారు. పోలీసులు దీనిని హై ప్రొఫైల్ కేసుగా పరిగణించారు. సుశాంత్ మరణంలో డ్రగ్స్ పాత్ర కూడా ఉందని పసిగట్టారు. 2020 నవంబర్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డ్ బరాటెల్స్ బార్టెల్స్ ను అరెస్ట్ చేసింది. అయితే కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి మహేశ్ జాధవన్.. బార్టెల్స్ పాత్రకు సంబంధించిన సరైన ఆధరాలు, రికార్డుల లేవని అభిప్రాయపడ్డారు.

www.prajanaava.in || హైదరాబాద్ శనివారం, ఆగస్టు 17, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# కేటీఆర్ ఖబర్దార్

## మహిళలను గౌరవించడం నేర్చుకో..

### మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ మహిళలు



**హుజూరాబాద్, ప్రజానావ:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు హు జూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పిలుపుమేరకు హుజూరాబాద్ మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మహిళలు. తెలంగాణ ఆడబిడ్డలను కించపరుస్తూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సంద ర్భంగా హుజరాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురా లు యేముల పుష్పలత మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవాన్ని చూసి ఓర్వలేని కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్య ఇచ్చి ముందుకు నడిపించేలా కార్యక్రమాలు చేపడితే చూసి భరించలేకపోతు న్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం కేటీఆర్ కి ఇష్టం లేదని అందుకే బస్సులలో తిరుగుతూ అల్లికలు చేస్తూ డాన్సులు చేయండి అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం సరైంది కాదని అన్నారు. వెంటనే కేటీఆర్ మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, హుజూరాబాద్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, కొలిపాక శంకర్, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, యండి అప్సర్, గంట కిరణ్ రెడ్డి, సొల్లు థశరథం, సందమల్ల బాబు, విజేందర్, కడారి తిరుమల, పుల్ల రాధ, శీలగాని లక్ష్మీ, రఘుపతి, రొంటాల సందీప్, కుర్ర శ్రీనివాస్ గౌడ్, కెఆర్ బిక్షపతి, యండి షాదిక్, సుజాత సోల్లు, సునిత, రేణుకా, కోమల, రిబ్కా, మనోహర దేవి, ఇమ్మడి నిరంజనీ, అరుణ, పాల్గొన్నారు.

# రేకుర్తిలో ఉచిత కంటి ఆపరేషన్లు

**మంథని, ప్రజానావ:** మంథనిలో పోలీస్ స్టేషన్ రోడ్ లో గల విజన్ కేర్ సెంటర్/రాయల్ ఆప్టికల్స్ దగ్గర కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు 21వ తేది బుధవారం రోజున నిర్వహించబడును. 50 సంవత్సరాలు పై బడిన కళ్ళు కనిపించని వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరు. ఉచిత రవాణా భోజన సౌకర్యం కలదు. ఆపరేషన్ చేసుకొనే వారు ఆధార్ కార్డ్,తెల్ల రేషన్ కార్డ్ జిరాక్స్,రూ. 220/-,చెద్దరు,ప్లేట్,గ్లాస్ వెంట తీసుకరాగలరు.. బుధవారం రోజున కరీంనగర్ కు తరలించడం జరుగుతుంది. గురువారం రోజున కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది. శుక్రవారం రోజున ఇంటికి పంపించడం జరుగుతుంది.

# వ్యవసాయ కూలీలకు దుస్తులు పంపిణీ



**మునగాల, ప్రజానావ:** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లకూవరపు వర ప్రసాద్ తన సతీమణి స్వర్గీయ రత్నమాల ఆరవ వర్ధంతి సందర్భంగా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ కూలీలకు లకూమారపు వరప్రసాద్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు నాగరాజు దంపతులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రంకెలు వేయడం కాదు

## విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకో..

- రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్



**కరీంనగర్, ప్రజానావ:** కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకు లు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బండి సంజయ్ రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానంపై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా..? రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా..? అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా.. ? కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వుల పాలు కావడం ఖాయమని హితవు పలికారు. దేశం కోసం ఇందిరాగాంధీ తన బాడీగార్డ్ల చేతిలో హత్యకు గురయ్యారని, అలాగే రాజీవ్ గాంధీ ఎల్ టిటిఈ మిలిటెంట్ల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలనే బలిదానం చేసిన గాంధీ కుటుంబంపై అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు. వాస్తవానికి లద్దక్ లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రకటన చేశారని, మీడియా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించిందని ఆరోపించారు. ఆక్రమణపై చర్చిద్దామని రాహుల్ గాంధీ పట్టుబడితే మోడీ పారిపోయారని విమర్శించారు. ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురి కాలేదని మోదీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. లద్దక్ లో కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని తేల్చిన రాహుల్ గాంధీ మరి బాంగ్లాదేశ్ విషయంలో రాహుల్ గాంధీ చైనాకు మద్దతుగా ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించారు. చరిత్ర తెలుసుకోకుండా కనీస పరిజ్ఞానం లేకుండా సంచలనాల కోసం నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజల్లో బండి సంజయ్ చులకన అవుతారని పేర్కొన్నారు. చైనాకు మద్దతుదారులు ఎవరో మీకు తెలవదా బండి సంజయ్ అని ప్రశ్నించారు. మద్దతుగా ఎవరు వ్యవహరిస్తున్నారో నీకు అర్థం కాలేదా అని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ కు స్వాతంత్రం తీసుకురావడానికి ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. 1971లో అప్పటి జన సంగ్ నేత అటల్ బిహారీ వాజ్పేయి ఇందిరాగాంధీని పార్లమెంట్ సాక్షిగా దుర్గామాత అని కీర్తించారని తెలిపారు. ఇది కూడా బండి సంజయ్కి తెలియకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ పార్టీల మధ్య వైరుధ్యం ఉండడం సహజమని, దేశం కోసం అన్ని పార్టీలు ఏకం కావడం చరిత్ర నిరూపించిందని ఈ సత్యాన్ని బండి సంజయ్ గమనించకపోవడం దారుణమని చెప్పారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అఖిలపక్ష సమావేశం హాజరయ్యారని, బంగ్లాదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని తాము సమర్థిస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ కూడా ఈ విషయంలో మాట్లాడరని తెలిపారు. ఇన్ని విషయాలు జరుగుతున్నా తెలుసుకోకుండానే రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనదిగా లేదని, ఆయనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయులు ఏ దేశంలో ఉన్న వారి సంక్షేమం,భద్రతా విషయంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. మోతిలాల్ నెహ్రూ ఆస్తులను పేదలకు పంచి ఇచ్చారని, స్వాతంత్ర పోరాటంలో దేశం కోసం జైలుకు సైతం వెళ్లారని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో జవహర్లాల్ నెహ్రూ కూడా జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. బంగ్లాదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలిపిన రాహుల్ గాంధీ జాతీయతను అసలు శంకించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అసలు ఏ విషయంలో కనీస అవగాహన లేకుండానే మాట్లాడడం అలవాటుగా మారిందని, ఇది మార్చుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బండి సంజయ్ కి సూచించారు. కనీస పరిజ్ఞానం లేకుండా నాలుకకు ఏది వస్తే అది మాట్లాడడం తగదని, ప్రజలు కూడా బండికి నాలెడ్జ్ లేదని గమనిస్తున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.



# ప్రజా ఉద్యమానికి లభించిన గౌరవం

### తెలంగాణ జేపసి హుజురాబాద్

**సైదాపూర్, ప్రజానావ:** యావత్ తెలం గాణ సబ్బండ వర్గాల ప్రజలు "ప్రత్యేక రాష్ట్ర" సాధన కోసం జరిపిన చారిత్రాత్మకమైన ఉద్యమానికి లభించిన గౌరవం. ప్రొ. ఎం. కొదండరాం గారు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు గా పదవీ బాధ్యతలు స్వీకరిచ డం సంతోషకరం. స్వచ్ఛా, స్వాతంత్రాలతో పాటు ఆత్మ గౌరవంతో జీవించే రాజ్యాంగ బద్ధమైన కనీస హక్కులకు విఘాతం ఏర్పడే సందర్భాల్లో తెలంగాణ ప్రజలకు ప్రొ. కోదండరాం గారు అండగా నిలవాలని, అలాగే అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలకు పరిష్కారం చూపేదశలో క్రియాశీలపాత్ర నిర్వహించాలని కోరుతున్నామన్నారు.


# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి..

## ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**సైదాపూర్, ప్రజానావ:** సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ వారి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వారి యొక్క సేవలను కొనియాడం జరిగింది. మన దేశ మహానేత భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత వారి యొక్క సేవలు వెలకట్టలేని అన్నారు. వారు మన దేశానికి రెండుసార్లు ప్రధాని కావడం మన దేశానికే గర్వకారణం. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండలాధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్, కొలిపాక తిరుపతి, నీళ్ల సతీష్, వంగసాగర్, సుదర్శన చారి, గొడిశాల కిరణ్, భూక్య రవి, నెల్లి శ్రీకాంత్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు లేక అవస్థలు : నిషాని



**బెజ్జంకి, ప్రజానావ:** బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు లేక వర్షా కాలం వ్యాధులు ఎక్కువ అవుతున్న తరుణంలో రోగులు అవస్థల పాలవుతున్నారని బీఎస్పీ జిల్లా కార్యదర్శి నిషాని రాజమల్లు తెలిపారు. డాక్టర్లను భర్తీ చేయవలసిందిగా అధికారులను, ప్రభుత్వాన్ని, కోరుతున్నామని, అదేవిధం గా రోగులకు అన్ని విధాల బ్లడ్ టెస్ట్ యూరిన్ టెస్ట్ ఈసీజి తీసే పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరుచున్నామని ,అతి త్వరలో డాక్టర్లను భర్తీ చేసి విధులు నిర్వహించేలా చేయాలని లేనియెడల ధర్నాకు పిలుపునిస్తామని సూచించారు.



# నాగపురి సంతోష్ గౌడ్‌ను పరామర్శించిన చర్లపల్లి

**జమ్మికుంట, ప్రజానావ:** ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన,నాగపురితిరుపతి గౌడ్ ఇటీవల తాడిచెట్టు నుండి జారీ కింద పడటం కుడి,చెయ్యి పక్క, సైడ్ బొక్కలు విరగడం జరిగినది, హనుమకొండ హాజార,హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ ఇంటికి వచ్చిన తిరుపతి గౌడ్ ఆరోగ్యరీత్యా తెలుసుకొని, జయ శంకర్ భూపాలపల్లి ,గౌడ సంఘం జిల్లా నాయకులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,పరామర్శించినారు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## ధరణి దరఖాస్తులపై
# ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సిరిసిల్ల, ప్రజానావ:** ధరణిలో దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ధరణి దరఖాస్తులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ల లాగిన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆర్డీఓలకు పంపించాలని, ఆ తర్వాత జిల్లా స్థాయిలో పరిశీలించిన అనంతరం పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా లాగిన్లలో కలిపి మొత్తం 866 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రమేష్, రాజేశ్వర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- రైస్ మిల్లర్లతో సమీక్ష



**సిరిసిల్ల, ప్రజానావ:** సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ శుక్రవారంహా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఖరీఫ్ సీజన్ 1,34,861 క్వింటాళ్ల రా రైస్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటిదాకా 63,742 క్వింటాళ్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ సీ ఐ) సివిల్ సప్లై శాఖలకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని వచ్చే నెల 30వ తేదీలోగా ఎఫ్ సీ ఐ, సివిల్ సప్లై కి సీఎంఆర్ రైసు రా రైస్ అందజేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచరని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారీగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు రా రైస్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రా రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. గన్ని బ్యాగులు సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్లుల యజమానులు అదనపు కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీటీలు తదితరులు పాల్గొన్నారు.





## నిండుకుండలా
# మూలవాగు ప్రాజెక్టు

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని మూలవాగు ప్రాజెక్టులోకి ఇటీవల కురిసిన వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా మారి మత్తడి దూకుతోంది. దీంతో గ్రామ రైతులు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– కోనరావుపేట, ప్రజానావ



రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ను శుక్రవారం సచివాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజక అభివృద్ధికి రూ. 5.49కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి, సత్కరించారు.

– కంటోన్మెంట్, ప్రజానావ

## భారీ వర్షానికి కామారెడ్డి పట్టణం
# జలమయం

**వరద నీటిలో మునిగిపోయిన కార్లు, టూవీలర్లు**
**డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమే వరద ముంపుకు కారణం**



**కామారెడ్డి, ప్రజానావ:** కామారెడ్డి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లపై నీరు ప్రవహిస్తూ ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతుంది. ఈ మేరకు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పట్టణ ప్రాంతంలోని పలు రోడ్లలో చెరువులను తలపించే విధంగా మెయిన్ రోడ్లతో సహ చెరువులను తలపించాయి. వాహనదారులు ఎటు పోలేక వరదనీతిలోనే బండ్లను, కార్లను వదిలివేసి తలదాచుకునేందుకు అగచాట్లు పడ్డారు. ప్రధాన రహదారిపై సుమారు 5 ఫీట్ల లోతు వరకు నీరు ప్రవహిస్తూ కార్లు బైకులు నీళ్లలోనే పడవల్లాగా మునిగి తేలుతున్నాయి. ఇంత జరుగుతున్న పాలకవర్గం పట్టణంలో ఇన్నేళ్లుగా పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను సరిగా చేయకపోవడమే దీనికి మూల కారణమని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎంత పెద్ద వర్షానికి అయినా నీరు సాఫీగా వెళ్లడానికి డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్నట్లయితే ఇలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకవర్గం కళ్ళు తెరిచి ఈ డ్రైనేజీ వ్యవస్థను బాగుపరిచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తే నీళ్లు ఎక్కడ ఇళ్లలోకి వచ్చి చేరతాయోనని ఆందోళన చెందుతూ గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు సుమారు గంటన్నర పాటు కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



# మంచినీటి సమస్యపై ఆరా

**త్వరలోనే ఇంద్రనగర్ రోడ్డు నెం. 14 నుంచి ఎల్వీ ప్రసాద్ వరకు మంచినీటి పైప్‌లైన్**

**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రనగర్ రోడ్డు నెంబర్ 14 నుంచి ఎల్వీ ప్రసాద్ వరకు మంచినీరు పైప్ నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు రూ.55 లక్షల నిధులు మంజూరయ్యాయి. కానీ పనులను చేపట్టడంలో జాప్యం జరిగి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. శుక్రవారం వాటర్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో పాటు వాటర్, సివరేజ్ అధికారులు, మంచినీటి సమస్యలను జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ నిర్మాణ పనులు జరిగితే ఇంద్రనగర్ వాసులకు ఎంతో మేలు జరుగుతుందని, రాత్రిపూట నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఉండదని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఫిల్మ్ నగర్‌లో సైతం ఎదుర్కొంటున్న మంచినీరు, సివరేజ్ సమస్యలను కూడా తెలిపారు. అనంతరం అధికారులు సానుకూలంగా స్పందించి పనులను ప్రారంభిస్తామని తెలిపారు.



# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా రజిత

**ఉప్పల్, ప్రజానావ:** ప్రభుత్వం అధికారికంగా ఆదివారం నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా ఉప్పల్ నియోజకవర్గం కాప్రాకు చెందిన అఖిలభారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వీరబోయిన రజిత గారు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ కుల సంఘం సభ్యులు , సర్దార్ సర్వాయి పాపన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చే యాలని రజిత పిలుపునిచ్చారు.



## కెరీర్ స్టార్టింగ్‌లో
# ఎన్నో ఇబ్బందులు పడ్డా..
### రష్మిక మందన్న

ప్రజెంట్ పాన్ ఇండియా రేంజ్‌లో టాప్ హీరోయిన్‌గా ఉన్న రష్మిక మందన్న కూడా కెరీర్ స్టార్టింగ్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో నిలదొక్కుకునేందుకు ఇబ్బంది పడ్డారు. తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో ఆ అనుభవాలను గుర్తు చేసుకున్నారు నేషనల్ క్రష్. కన్నడ తో వెండితెరకు పరిచయం అయి ఇప్పడు పాన్ ఇండియా మార్కెట్‌ను రూల్ చేస్తున్న బ్యూటీ రష్మిక మందన్న. తెలుగుతో పాటు హిందీలోనూ వరుస లు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ కెరీర్ స్టార్టింగ్‌లో అవకాశాల కోసం చాలా ఇబ్బందులు పడ్డారు. నటిగా ప్రూవ్ చేసుకోవాలన్న కోరికతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తనకు, మొదట్లో ఎన్నో తిరస్కరణలు ఎదురయ్యాయన్నారు రష్మిక. ఆడిషన్స్‌కు వెళ్లిన ప్రతీసారి రిజెక్ట్ అవుతుండటంతో ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్నని చెప్పారు. కొంత మంది ముఖం మీద 'నువ్వు నటిగా సక్సెస్ కాలేవు' అని చెప్పిన ఘటనలను గుర్తు చేసుకున్నారు. ఓ కు హీరోయిన్‌గా సెలెక్ట్ చేసిన మూడు నెలల వర్క్‌షాప్ కూడా చేసిన తరువాత ఆ ప్రాజెక్ట్ ఆపేశారని, ఆ ఘనట తనను మానసికంగా ఎంతో ఇబ్బంది పెట్టిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎప్పుడూ ఇండస్ట్రీ వదిలిపెట్టి వెళ్లాలన్న ఆలోచన మాత్రం రాలేదన్నారు రష్మిక. ఇప్పుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నారు ఈ బ్యూటీ.



## అనిల్ రావిపూడితో
# వెంకటేశ్ సినిమా

వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్, దిల్‌రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3' సినిమాల తర్వాత ఈ ముగ్గురి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ చిత్ర సెట్లోకి వెంకటేశ్ అడుగు పెట్టారు. ఈ మేరకు చిత్ర బృందం ఓ మేకింగ్ వీడియోని పంచుకుంది. దీన్ని బట్టి ఈ ప్రస్తుత షెడ్యూల్‌లో వెంకీతో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. తన అందమైన భార్య.. మాజీ ప్రియురాలు మధ్య జరిగే క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత మందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



## బాలీవుడ్‌పై
# కన్నేసిన శ్రీలీల

కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.



## వయ్యారాలు ఒలకబోస్తున్న
# ప్రియా ప్రకాష్ వారియర్..

ప్రియా ప్రకాష్ వారియర్ ఒక్క తోనే సెన్సెషన్ సృష్టించింది. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ బ్యూటీకి.. ఆ తర్వాత అంతగా అవకాశాలు రాలేదు. చివరిసారిగా సాయి ధరమ్ తేజ్ నటించిన బ్రో లో నటించింది. కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్, వీడియోస్ షేర్ చేస్తూ సందడి చేస్తుంది.

# విప్లవాత్మక జిఎస్టీపై పునరాలోచన ఏదీ ?

**ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి**
**ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ విధించడం ఎంతకాలం**
**మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల**




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 :** భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జిఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి పనికి జిఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జిఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జిఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతు న్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 78ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉన్న 500 రూపాయల విలువ ఇప్పు డు పది వంద నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాల్టి వంద నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. అందుకు క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.






# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా?

## దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం
## రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య



**ముంబై, ఆగస్టు 16 :** రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమ తుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నా డుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయ లను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపా యి విలపిస్తుండగా, నిత్యావ సరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీ నమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అను మానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎ న్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శి స్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటిం చారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రద ర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎం ఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మో హన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్న ది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుం దన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బ ణం, ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటి చర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్య లోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది. భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ, సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.

# నిండుకుండలా నాగార్జున సాగర్..

### పెద్ద ఎత్తున వరద.. 4 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

**ప్రజానావ:** నాగార్జున సాగర్ జలాశయానికి వరద పెరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద పోటెత్తింది. ఎగువ కురిసిన వర్షాలకు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులకు వరద రాగా.. డ్యామ్ జలకళను సంతరించుకున్నది. ఇప్పటికే జలాశయం నిండకుండను తలపిస్తున్నది. దీంతో సాగర్‌లోని 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 79,528 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రస్తుత, పూర్తి నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 312 టీఎంసీలు. నాలుగు రోజుల కిందటి వరకు వరద ప్రవాహం రావడంతో 24 గేట్లు.. ఆ తర్వాత 18 గేట్లను ఎత్తి నీటి దిగువకు వదిలారు. రెండు రోజుల క్రితం వరద రావడంతో బుధవారం రెండు గేట్లను ఎత్తగా.. గురువారం వరద మరింత పెరిగింది. దాంతో ఆరు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. వరద మరింత పెరగడంతో ఇవాళ నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో సాగర్‌కు క్యూ కట్టారు. వరుసగా సెలవులు రావడంతో సాగర్ వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# ఆటకు దూరంగా!

- పిస్టల్ చప్పుళ్లతో తీరిక లేకుండా గడిపా
- మూడు నెలల పాటు విరామం తీసుకుంటా
- గుర్రపు స్వారీ, స్కేటింగ్, డ్యాన్స్ ఇష్టం
- పారిస్ ఒలింపిక్స్ నా కెరీర్‌లోనే చాలా కీలకం
- ఒలింపిక్ డబుల్ మెడల్ విన్నర్ మను బాకర్





**న్యూఢిల్లీ:** భారత షూటింగ్ సంచలనం, ఒలింపిక్ డబుల్ మెడల్ విన్నర్ మను బాకర్ కొన్ని రోజుల పాటు ఆటకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. పారిస్ ఒలింపిక్స్ కోసం ఎడతెరిపి లేకుండా శ్రమించిన బాకర్ కొంత కాలం పాటు విరామం తీసుకోవాలని భావిస్తోంది. కోచ్ జస్పాల్ రానాతో కలిసి పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో బాకర్ పలు విషయాలను వెల్లడించింది. ఒలింపిక్ పతకం సాధించాలనే లక్ష్యంతో పిస్టల్ చప్పుళ్లతో తీరిక లేకుండా గడిపానని, దీంతో కొన్ని నెలలు షూటింగ్‌కు కాస్త దూరంగా ఉండాలని భావిస్తున్నట్టు వెల్లడించింది. మూడు నెలల పాటు విరామం తీసుకుని, గుర్రపు స్వారీ, స్కేటింగ్, భరతనాట్యం తదితర అంశాలపై దృష్టి పెడుతున్నట్టు వెల్లడించింది. మను బాకర్ పీటీఐ భేటీలో పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఎప్పుడూ షూటింగ్‌తో తీరిక లేకుండా ఉండే తనకు ఇప్పుడు కొంత సమయం లభించింది. చిన్నతనంలో కరాటేలో శిక్షణ పొందానని, అయితే షూటింగ్ వల్ల దీనికి తగినంత సమయం కేటాయించలేక పోయానని పేర్కొంది. ఇప్పుడు నా వ్యక్తిగత ఇష్టాల కోసం సమయం వెచ్చించాలని భావిస్తున్నా. నాకు చాలా అభిరుచులున్నాయి. వాటిని నెరవేర్చుకుని సమయం ఆసన్నమైంది. గుర్రపు స్వారీ, స్కేటింగ్ అంటే తనకుఎంతో ఇష్టం. డ్యాన్స్ కూడా చాలా ఇష్టమే. భరతనాట్యం నేర్చుకుంటున్నా. ఒలింపిక్స్ నేపథ్యంలో భరతనాట్యం క్లాసులకు హాజరుకావడం కుదరలేదు. ఇప్పుడు దీని కోసం సమయం కేటాయిస్తా. వయోలిన్‌లో కూడా తనకు ప్రావీణ్యం ఉన్నట్టు మను బాకర్ వెల్లడించింది. గుర్రాపు స్వారీ అంటే తనకు చాలా ఇష్టమని దాని కోసం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నట్టు వివరించింది. దీంతో పాటు స్కైడైవింగ్, స్కూబా డైవింగ్ కూడా చేయలాని భావిస్తున్నట్టు తెలిపింది. ఈ జాబితాను విన్న కోచ్ రానా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. గుర్రపు స్వారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇచ్చే ప్రసక్తేలేదని రానా స్పష్టం చేశాడు. స్కేటింగ్, గుర్రపు స్వారీ వంటి క్రీడలు చాలా ప్రమాదం కూడుకున్నవని ఈ క్రమంలో గాయాలకు గురయ్యే ప్రమాదం ఉందని రానా అభిప్రాయపడ్డాడు. అయితే మను బాకర్ మాత్రం తాను ఇప్పటికే ఈ క్రీడల్లో శిక్షణ తీసుకున్నానని, ఏదైన గాయం జరిగితే తనదే పూర్తి బాధ్యత అని సరదాగా చెప్పింది. ఇక పారిస్ ఒలింపిక్స్ తన కెరీర్‌లోనే చాలా కీలకమని వివరించింది. విశ్వక్రీడల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉండేదని, అయితే తన ఆట పూర్తిగా సంతృప్తి ఇచ్చిందని మను బాకర్ వ్యాఖ్యానించింది.




# షమీపునరాగమనం చేసేనా?



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో సిరీస్ తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లపై కన్నేసింది. ఇరు జట్ల మధ్య ఈ సిరీస్ ప్రారంభం కావడానికి ఇంకా నెల రోజుల సమయం ఉంది. శ్రీలంకలో జరిగిన టీ20 సిరీస్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. ఆ తర్వాత వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ జట్టు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. టీ20, వన్డే తర్వాత ఇప్పుడు టెస్టు క్రికెట్ వంతు వచ్చింది. బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో 2 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. భారత కొత్త ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌కి ఇదే తొలి టెస్టు సిరీస్. దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని గంభీర్ జట్టులోని ప్రధాన ఆటగాళ్లను కోరాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా మినహా ప్రధాన ఆటగాళ్లందరూ దులీప్ ట్రోఫీలో ఆడనున్నారు. గాయం కారణంగా మహ్మద్ షమీ ఈ టోర్నీలో ఆడడం లేదు. భారత్ చివరిసారిగా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో తలపడింది. ఆ జట్టులో ఉన్న చాలా మంది ఆటగాళ్లకు బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు అవకాశం లభించదు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో టీమిండియా సభ్యులుగా ఉన్న నలుగురు ఆటగాళ్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం. వీరికి బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో అవకాశం లభించదు. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రజత్ పాటిదార్ అరంగేట్రం చేశాడు. సిరీస్‌లోని 3 మ్యాచ్‌ల్లో అతనికి అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 3 టెస్టుల 6 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 32, 9, 5, 0, 17, 0 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ పునరాగమనం తర్వాత మళ్లీ పాటీదార్‌కు అవకాశం దక్కే అవకాశం చాలా తక్కువ. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ దేవదత్ పడిక్కల్ కూడా అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కించుకున్నాడు. ధర్మశాల టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ 65 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్ ఉన్నప్పటికీ, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో పడిక్కల్ తన స్థానాన్ని సంపాదించుకోలేకపోవచ్చు. భారత్ తరపున 7 టెస్టు మ్యాచ్‌లు ఆడిన కేఎస్ భరత్ ఎంపిక కావడం కష్టం. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టెస్టు మ్యాచ్‌లలో అతనికి అవకాశం లభించింది. కానీ, అతను విఫలమయ్యాడు. ఈ కారణంగా ధృవ్ జురెల్‌కు ప్లేయింగ్-11లో చోటు కల్పించారు. కారు ప్రమాదం తర్వాత రిషబ్ పంత్ ఫిట్‌గా తిరిగి వచ్చాడు. టెస్టు జట్టులో అతని ఎంపిక ఖాయమని భావిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కేఎస్ భరత్ బయటకు వెళ్లాల్సి రావచ్చు. ఇంగ్లండ్ తో రాంచీ టెస్టులో అరంగేట్రం చేసిన ఆకాశ్ దీప్ కు ఎంపిక కావడం కష్టమే. మహ్మద్ షమీకి గాయం కారణంగా ఆకాష్ ఎంపికయ్యాడు. గాయం తర్వాత షమీ నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో శిక్షణ తీసుకుంటున్నాడు. షమీ పునరాగమనం చేస్తే ఆకాష్ దీప్ బయటకు వెళ్లాల్సి ఉంటుంది.

# అదే నాకు అసలైన గేమ్: కోహ్లీ



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన క్రికెటర్లలో విరాట్ కోహ్లి ఒకడు. అన్ని ఫార్మాట్లలో నిలకడ, దూకుడు శైలి, నాయకత్వ లక్షణాలు క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాయి. ఆట పట్ల విరాట్‌కు ఉన్న అభిరుచి, అంకితభావం అతన్ని క్రికెట్‌లో అత్యంత ఉన్నత శిఖరాలకు చేర్చాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులు బద్దలు కొట్టిన విరాట్.. ఒకానొక దశలో గడ్డుకాలాన్ని ఎదుర్కొన్నాడు. మూడేళ్ల పాటు ఏ ఫార్మాట్‌లోనూ సెంచరీ చేయలేదు. ఆపై తిరిగి పుంజుకున్నాడు. అందుకే విజయాలను మాత్రమే కాకుండా.. క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండటం చాలా ముఖ్యమని కోహ్లి అంటున్నాడు. విరాట్ కోహ్లి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ॥॰% 'జీవితం లేదా కెరీర్ ఏదైనా సరే గొప్పగా లేనప్పుడు ఎలా స్పందిస్తారు?, వాటిని ఎదుర్కొని ఎలా ముందుకుసాగుతారు? అనే విషయాలు చాలా సున్నితమైనవి. ఫలితాలు మనకు అనుకూలంగా రానప్పుడు ఏ పనీ చేయలేం. ప్రాక్టీస్‌కు చేద్దామని కానీ.. జిమ్‌లో కసరత్తులు చేద్దామని కానీ ఆసక్తి ఉండదు. జీవితంలో కేవలం విజయం సాధించినప్పుడు సంబరాలు చేసుకోవడమే కాదు క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండాలి. ఎప్పుడూ కఠినంగా శ్రమించాలి. సక్సెస్‌తో సంబంధం లేకుండా కష్టపడాలి. నావరకైతే అదే అసలైన గేమ్. ఇదంతా దేవుడి పరీక్షగా భావించాలి. ఉన్నత స్థాయిలో కష్టపడకపోతే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేం' అని అన్నాడు. 2020, 2021, 2022లో విరాట్ కోహ్లి దారుణంగా విఫలమయ్యాడు. దాదాపు మూడేళ్ల పాటు ఏ ఫార్మాట్‌లోనూ సెంచరీ చేయలేదు. హాఫ్ సెంచరీలు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించినా.. సెంచరీ లేదని చాలా విమర్శలు వచ్చాయి. చివరిగా 2022 టీ20 ప్రపంచకప్‌లో శతకం చేశాడు. ఆ తర్వాత అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అద్భుత హాఫ్ సెంచరీ చేశాడు. ఇటీవల శ్రీలంకపై వన్డే సిరీస్ ఆడిన విరాట్.. ప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం వచ్చే నెలలో స్వదేశానికి రానున్నాడు.

# బంగ్లాలో కష్టమే!

- యూఏఈలో మహిళల టీ20 వరల్డ్ కప్?
- 20న ఐసీసీ తుది నిర్ణయం



**దుబాయి:** ఈ ఏడాది అక్టోబర్‌లో బంగ్లాదేశ్ వేదికగా జరగాల్సిన మహిళల టీ20 ప్రపంచకప్‌ను మరో దేశానికి మార్చడం ఖాయంగా కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో అక్కడ వరల్డ్‌కప్ జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. భారత్‌ను ఈ టోర్నీని నిర్వహించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కోరింది. అయితే బిసిసిఐ ఈ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. వరల్డ్‌కప్ నిర్వహించడం కుదరదని బీసీసీఐ కార్యదర్శి జైషా స్పష్టం చేశారు. దీంతో శ్రీలంక లేదా యూఏఈలో వరల్డ్‌కప్ నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. యూఏఈ టోర్నీ నిర్వహించడానికి ముందుకు రావడంతో అక్కడే ఈ ప్రపంచకప్ జరిగే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. కానీ ఆగస్టు 20 తర్వాతే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వరల్డ్‌కప్ టోర్నీ నిర్వహణపై ఒక నిర్ణయానికి రావడానికి తమకు కొంత సమయం కావాలని బంగ్లా క్రికెట్ బోర్డు కోరింది. దీంతో ఐసీసీ దీనిపై కొంత సమయం వేచి చూడాలనే ధోరణిలో ఉంది. అయితే ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో అక్కడ వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్ నిర్వహించడం దాదాపు అసాధ్యమేనని చెప్పాలి. దీంతో యూఏఈకి ఈ మెగా టోర్నీ మారడం తథ్యంగా కనిపిస్తోంది. ఆగస్టు 20న దీనిపై ఐసీసీ తుది ప్రకటన విడుదల చేసే అవకాశాలున్నాయి. కాగా, షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి 20 వరకు మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగాల్సి ఉంది. వారం రోజుల ముందుగానే సెప్టెంబర్ 27 నుంచి వార్మప్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. కానీ, బంగ్లాదేశ్‌లో అనూహ్య పరిస్థితులు ఏర్పడడంతో అక్కడ టోర్నీ నిర్వహించడం ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ఐసీసీ ఇతర చోటికి వేదికను మార్చాలని యోచిస్తోంది. తొలుత బీసీసీఐని ఐసీసీ ఈ విషయంలో సంప్రదించింది. కానీ బీసీసీఐ ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. దీంతో ఇతర వేదికలపై ఐసీసీ దృష్టి సారించింది. ఈ పరిస్థితుల్లో యూఏఈ ముందుకు రావడంతో అక్కడే మెగా టోర్నీ నిర్వహించాలని ఐసీసీ భావిస్తోంది.

# పతకాధారులుగా భాగ్యశ్రీ, సుమిత్ అంతిల్






**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మకమైన పారా ఒలింపిక్స్ ఆరంభోత్సవ వేడుకల్లో భారత పతాకధారులుగా షాట్‌పుట్ క్రీడాకారిణి భాగ్యశ్రీ జాదవ్, స్టార్ జావెలియన్ త్రో ఆటగాడు సుమిత్ అంతిల్ వ్యవహరిస్తారు. ఆగస్టు 28 నుంచి పారిస్ వేదికగా పారాలింపిక్స్ జరుగనున్నాయి. దీని కోసం 84 మంది కూడిన బృందాన్ని భారత్ బరిలో దించుతోంది.

పారాలింపిక్స్ ఆరంభ వేడుకల్లో భాగ్యశ్రీ, సుమిత్ పతాకధారులుగా వ్యవహరించనున్నారు. షాట్‌పుట్‌లో భాగ్యశ్రీ అత్యంత నిలకడైన ప్రదర్శనతో అలరిస్తోంది. ఇక జావెలిన్‌త్రో సుమిత్ ఇప్పటికే ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. అంతేగాక టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణం కూడా సాధించాడు. టోక్యోలో భారత్ ఐదు స్వర్ణాలు, 8 రజతాలు, మరో 6 కాంస పతకాలు సాధించి సత్తా చాటింది. ఈసారి పారిస్‌లో మరింత మెరుగైన ప్రదర్శతో అలరించాలని భావిస్తోంది. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కనావో, సైక్లింగ్, బ్లైండ్ జూడో, పవర్ లిఫ్టింగ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టిటి తదితత క్రీడాంశాల్లో భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657